నీలగిరి నిత్యపద్యం
ఆటవెలది

మాటవాడరాదు తూటవలెను నీవు
మాటకున్న శక్తి మరచిపోకు
మాట మంత్రమౌను మరణంబు దాటించు
మాట మహిమనెరిగి మసలుకొనుము
మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు, కవి



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక




**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 121 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 30-7-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


# కాలుష్యరహిత సిటీగా హైదరాబాద్



## 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు

- అండర్ గ్రౌండ్ విద్యుత్ ఏర్పాటు చేసేందుకు చర్యలు
- కోర్ సిటీలో కాలుష్య నియంత్రణపై దృష్టి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్,జులై 29 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )

హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారంరాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని -మిగతా 2 లో



## నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు వార్తలు అవాస్తవం..

- విదేశాంగ శాఖ వర్గాలు స్పష్టం

న్యూఢిల్లీ

కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దైందంటూ వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. అవన్నీ అవాస్తవమని పేర్కొన్నాయి. నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు కాలేదని మంగళవారం వెల్లడించాయి. నిమిష ఉరిశిక్షను రద్దు చేస్తూ యెమెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటూ భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ మత ప్రబోధకుడు కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం సోమవారం రాత్రి ప్రకటించింది. అక్కడ జరిగిన ఉన్నత స్థాయి భేటీలో ఉరిశిక్షణ రద్దు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీనిపై భారత విదేశాంగ శాఖ వర్గాలు తాజాగా స్పందించాయి. నిమిష మరణశిక్ష రద్దు చేశారంటూ కొంత మంది వ్యక్తులు నుంచి వచ్చిన సమాచారం అవాస్తవమని వెల్లడించాయి. ఈ విషయంపై తమకు యెమెన్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని పేర్కొన్నాయి.యెమెన్ జాతీయుడు మహద్ హత్యకేసులో నిమిష ప్రియకు మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. మహద్‌తో కలిసి ఆమె వ్యాపారం చేసింది. అయితే ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఆమె తన పాస్‌పోర్టు కోసం అడిగింది. కానీ పాస్‌పోర్టు ఇచ్చేందుకు -మిగతా 2 లో

## కాల్పుల విరమణలో మూడో దేశం

# జోక్యం లేదు




### ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలకు బుద్ధి చెప్పాం

- ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనను తోసిపుచ్చిన మోడీ
- సిందూర్‌లో త్రివిధ దళాలు సత్తా చాటాయి
- కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేసిన త్రివిధ దళాలు
- ఆపరేషన్‌పై కాంగ్రెస్, విపక్షాల తీరు దారుణం
- సైన్యం స్థయిర్యం దెబ్బతినేలా వ్యాఖ్యాలు
- ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రధాని మోడీ సమాధానం

న్యూఢిల్లీ, జులై 29 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )

పాక్‌తో కాల్పుల విరమణలో అమెరికా పాత్రను లోక్‌సభ వేదికగా ప్రధాని మోడీ తోసిపుచారు. ఇందులో మూడో వ్యక్తి ప్రమేయం లేదని తేల్చి చెప్పారు. ఇదే సందర్భంలో ప్రధాని మోదీ.. కాంగ్రెస్, విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. -మిగతా 2 లో



## సైన్యం చేతులు కట్టేసి. పాక్‌తో సయోధ్య

- ఉగ్రదాడులకు దీటుగా సమాధానం చెప్పడంలో విఫలం
- దమ్ముంటే ట్రంప్ వ్యాఖ్యలను ఖండించాలి
- ఆపరేషన్ సిందూర్ చర్చపై రాహుల్

న్యూఢిల్లీ జులై 29 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )

ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సైనికుల చేతులు కట్టేశారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సాయుధ దళాలకు మద్దతుగా నిలిచే విషయంలో ప్రభుత్వానికి రాజకీయ సంకల్పం కొరవడిందని విమర్శించారు. తాము యుద్ధం కోరుకోవడం లేదని పాకిస్థాన్‌కు భారత ప్రభుత్వమే తెలియజేసిందన్నారు. 'ఆపరేషన్ సిందూర్ 'పై చర్చ సందర్భంగా లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. పహల్గాం ఉగ్రదాడిని పాకిస్థాన్ -మిగతా 2 లో



## చిదంబరం జీ.. వారు పాక్‌కు చెందిన ఉగ్రవాదులేనని చెప్పడానికి ప్రూఫ్స్ ఉన్నాయి

- ఆయన పాకిస్థాన్‌ను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఉంది
- ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారే
- ఆపరేషన్ మహాదేవ్ ద్వారా ప్రతీకారం తీర్చుకున్నాము

న్యూఢిల్లీ –

26 మందిని బలిగొన్న పహల్గాం దాడి ఉగ్రవాదులు స్వదేశీ వ్యక్తులంటూ కాంగ్రెస్ నేత పి.చిదంబరంచేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తీవ్రంగా స్పందించారు. ఆయన పాకిస్థాన్‌ను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారేనని రుజువు చేసే ప్రూఫ్స్ తమ వద్ద ఉన్నాయని షా స్పష్టం చేశారు.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో రెండో రోజు చర్చ కొనసాగుతోంది. ఈ చర్చ సందర్భంగా అమిత్ షా మాట్లాడారు. ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. పహల్గాం దాడికి ఆపరేషన్ మహాదేవ్ ద్వారా ప్రతీకారం తీర్చుకున్నట్లు ప్రకటించారు. ఈ ఆపరేషన్ ద్వారా పహల్గాం దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చినట్లు సభలో ప్రకటించారు. ఇక ఈ సందర్భంగా దాడికి -మిగతా 2 లో

## రాజాసింగ్ .. రా అంటే మళ్లీ వాలిపోతా

- బీజేపీ నా సొంతిల్లు...కొన్నిపొరపాట్లు జరిగాయి
- గోషామహల్‌కుఉప ఎన్నిక రానేరాదు
- ఎమ్మెల్యే రాజాసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్,

గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనను బీజేపీ ఎమ్మెల్యే అని చెప్పొచ్చని, గోషామహల్‌కు మూడేళ్లు తానే ఎమ్మెల్యే అని పేర్కొన్నారు. కొన్ని తాను తప్పులు చేశానని, సోషల్ మీడియా మరికొన్ని తప్పుడు ప్రచారం చేసిందన్నారు. -మిగతా 2 లో




## బీరు బిర్యానీ ఇచ్చి...బిచ్చగాళ్ల వీర్యం..

# అడ్డ కూలీల అండం

### వీర్యం కోసం పోర్న్ వీడియోలు



- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఫుట్ పాత్ల పై ఉన్న బిచ్చగాళ్లకు బీరు బిర్యానీ ఆఫర్ చేసి వారి నుంచి వీర్యం సేకరణ
- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఫుట్ పాత్ల పై ఉన్న బిచ్చగాళ్లకు బీరు బిర్యానీ ఆఫర్ చేసి వారి నుంచి వీర్యం సేకరణ
- ఐవీఎఫ్, సరోగసీ కేసుల రికార్డులు, ఫైళ్లను స్వాధీనం
- 200 మంది దంపతులు రిజిస్ట్రేషన్
- ట్రీట్మెంట్ తీసుకున్న దంపతులకు పోలీసుల ఫోన్లు
- హైదరాబాద్, విజయవాడ, వైజాగ్ తో పాటు ఒడిశా, కోల్ కతాలో బ్రాంచీలు
- స్పెర్మ్ దానం చేయాలని నిర్వాహకుల ప్రచారం

హైదరాబాద్ జులై 29 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )

సరోగసీ పేరుతో పేద దంపతుల నుంచి శిశువులను తక్కువ రేటుకు కొని.. సంతానం లేని వారికి లక్షల్లో అమ్ముకున్న సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకుల అరాచకాలు పోలీసుల దర్యాప్తుతో ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. సికింద్రాబాద్ చుట్టుపక్క ప్రాంతాల్లో, రైల్వే స్టేషన్ ఫుట్ పాత్రపై ఉన్న బిచ్చగాళ్లకు బీరు, బిర్యానీ ఆఫర్ చేసి వారి నుంచి వీర్యం సేకరించినట్టు తెలుస్తున్నది. వీర్యం తీసుకునేప్పుడు వారికి పోర్న్ వీడియోలు చూపించేవారని సమాచారం. దర్యాప్తులో భాగంగా నార్త్ జోన్ గోపాలపురం పోలీసులు.. సృష్టి క్లినిక్ నుంచి పెద్ద -మిగతా 2 లో



' నీలగిరి ఎక్స్ ప్రెస్ ' ఎక్స్ క్లూజివ్




# కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు


(మొదటి తరువాయి)

ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం, భారత సేనల శౌర్య, ప్రతాపాల ప్రదర్శన తర్వాత విజయోత్సవాలు చేసుకుంటున్నామన్నారు. 140 కోట్ల భారతీయుల ఐక్యత, ఇచ్ఛాశక్తి ఫలాలతో భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో వాడీ వేడిగా జరిగిన చర్చకు సమాధానం గా ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత కూడా మాకు చెప్పలేదు. మే 9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాతో ఫోన్‌లో మాట్లాడారు. పాక్ భారీగా దాడి చేయబోతోందని ఆయన హెచ్చరించారు. పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని జేడీ వాన్స్‌కు చెప్పా. పాక్‌కు ఎవరు సాయం చేసినా.. చూస్తూ ఊరుకొనేది లేదని చెప్పాం. పాక్ ఎలాంటి దాడి చేసినా మేం చూసుకుంటామని వాన్స్‌కు చెప్పాం. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెప్తామని జేడీ వాన్స్‌కు చెప్పాం. పాక్‌కు ఎవరు సహాయం చేసినా.. చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశాం. పాక్‌కు చిరకాలం గుర్తుండి పోయే సమాధానం ఇచ్చాం. పాక్ డీజీఎం అర్ధరాత్రి ఫోన్ చేసి దాడులు ఆపాలని బతిమాలితేనే ఆపరేషన్ సిందూర్ నిలిపివేశామని అన్నారు. ఈ ఆపరేషన్ సందర్భంగా త్రివిధ ధళాలకు సంపూర్ణ స్వేఛ్ఛ నిచ్చామని మోదీ తెలిపారు. భారత సైన్యం పాక్‌లో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిందని, ఊహలకు కూడా అందని విధంగా టెర్రరిస్టులను శిక్షించామని, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులను మట్టిలోనే కలిపేశామని అన్నారు. ఏప్రిల్ 22న కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే పహల్గాం దాడులు అన్నారు. ఈ దాడి తర్వాత ఉగ్రవాదులను మట్టిలో కలుపుతామని ప్రతినబూనాం. ద్రోహులకు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని చెప్పాం. ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాలని అఖిలపక్ష భేటీలోనూ చర్చించాం. పాక్ భూభాగంలోకి వెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్ ఎయిర్ బేస్‌లు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నాయి. అణుబాంబులు బెదిరింపులు చెల్లవని పాక్‌ను హెచ్చరించాం. 193 దేశాల్లో 190 దేశాలు ఆపరేషన్ సిందూర్‌ని సమర్థించాయి. పాక్‌కు కేవలం మూడు దేశాలే అండగా నిలిచాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను కాంగ్రెస్ మాత్రమే తప్పుపడుతోందని,స్వార్ధ రాజకీయాల కోసం సైనికుల పరాక్రమాలను తక్కువ చేస్తోంది.

# బీరు బిర్యానీ ఇచ్చి...బిచ్చగాళ్ల వీర్యం.. అడ్డ కూలీల అండం



(మొదటి తరువాయి)



సంఖ్యలో ఐవీఎస్ సరోగసీ కేసుల రికార్డులు, ఫైళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తున్నది. దాదాపు 200 మంది దంపతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు సమాచారం. ఐవీఎఫ్, సరోగసీ ఐవీఎఫ్ ట్రీట్మెంట్ తీసుకున్న దంపతులకు పోలీసులు ఫోన్లు చేస్తూ వివరాలు సేకరిస్తున్నారు. కొందరు ఫోన్ కాల్స్ కు స్పందించడం లేదని సమాచారం. సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్కు సిటీలో కూకట్పల్లి, కొండాపూర్ ప్రాంతాల్లో బ్రాంచీలు ఉన్నట్లు గుర్తించారు. అలాగే, ఏపీలోని విజయవాడ, వైజాగ్ తో పాటు ఒడిశా, కోల్కతాలోనూ బ్రాంచీలు ఉన్నట్లు సమాచారం.

**- అండానికి రూ.25వేలు, వీర్యానికి రూ.4వేలు**

వీర్యం కోసం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఉండే బిచ్చగాళ్లు, అమాయకులను ముందుగా గుర్తించేవాళ్లు. వారికి డబ్బులు, బీరు, బిర్యాని ఆఫర్ చేస్తూ వీర్యం సేకరించేవారు. సిగ్గుపడేవాళ్లకు సెపరేట్గా పోర్న్ వీడియోలు చూపించి.. వీర్యం కలెక్ట్ చేసేవారని తెలిసింది. మరోవైపు ఇండియన్ స్పెర్మ్ టెక్ సంస్థపై పోలీసులు దాడులు చేశారు. నాలుగేండ్ల కింద సికింద్రాబాద్ లో ప్రారంభించిన ఈ సంస్థకు.. సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ తో సంబంధాలు ఉన్నాయి. స్పెర్మ్ దానం చేయాలని నిర్వాహకులు ప్రచారం చేసేవాళ్లు. వందలాది మంది నుంచి వీర్యం, అండాలు సేకరించినట్లు సమాచారం. రోజువారీ కూలీలు, పేదరికంతో బాధపడుతున్న దంపతులు, యువకుల నుంచి సేకరించినట్టు తెలుస్తున్నది. వీర్యం ఇస్తే రూ.800 నుంచి రూ.4వేల వరకు ఇచ్చేవాళ్లు. వీరికి కూడా పోర్న్ వీడియోలు చూపిస్తూ శాంపిల్స్ సేకరించేవారని సమాచారం. అండం ఇచ్చే మహిళలకు రూ.10 వేల నుంచి రూ.25వేల వరకు ఇచ్చేవారని తెలుస్తున్నది. ఇలా సేకరించిన వీర్యం, అండాలను అహ్మదాబాద్కు తరలించేవాళ్లు.

**- పర్మిషన్లు ఉన్నాయని బుకాయిస్తూ ట్రీట్ మెంట్**

ప్రభుత్వం నుంచి అన్ని పర్మిషన్లు ఉన్నాయని నిర్వాహకులు బుకాయిస్తున్నప్పటికీ, అసలు వీరికి ఎలాంటి అనుమతుల్లేవని పోలీసులు చెప్తున్నారు. దాడుల్లో దాదాపు 20 మంది నుంచి సేకరించిన నమునాలు, రికార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నార్త్ జోన్ డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బృందం.. సృష్టి కేసుపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నది. ఐవీఎఫ్, సరోగ రాకెట్ వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

**సుమోటోగా తీసుకున్న హెచ్ఆర్సీ**

అక్రమ సరోగసీ, శిశువులను అమ్మే వ్యవహారంపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ స్పందించింది. సికింద్రాబాద్లో ఉన్న యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం అంతటా ఉన్న అనుబంధ క్లినిక్లో చట్టవిరుద్ధమైన, అనైతిక పద్ధతులకు సంబంధించి వివిధ వార్తా పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా సుమోటోగా స్వీకరించింది. ఈ వ్యవహారంపై ఆగస్టు 28లోగా సమగ్ర నివేదిక అందజేయాలని రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది.

## సంక్షేమ హాస్టళ్లకు మౌలిక వసతులు అవసరం : యూఎస్ఎఫ్ఐ



**కరీంనగర్, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ల దయనీయ పరిస్థితిపై యూఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అల్లెపు అభిలాష్ ఆవేదన వ్యక్తం చేశారు. మౌలిక వసతుల లేకపోవడం, వర్షాకాలంలో భవనాల ఊరుగుదల, బాత్రూములకు తలుపుల లేమి వంటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. వార్డెన్ల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని, అవసరమైన సీట్లు, స్టడీ హాల్ ఏర్పాటుకి కృషి చేయాలని కోరారు. అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ప్రెస్‌మీట్‌లో నవీన్, ప్రశాంత్, సిద్ధు, రామ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ నాగలక్ష్మి దేవాలయం లో ఘనంగా నాగుల పంచమి...



**అంబర్పేట్, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తిరుమల నగర్ మెయిన్ రోడ్డు లోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ నాగలక్ష్మి దేవాలయం లో నాగుల పంచమి ఘనంగా జరిగింది. మహిళలు నాగలక్ష్మి దేవాలయంలో గల పుట్ట వద్ద పాలు పోసి భక్తిశ్రద్ధలతో హారతులు ఇచ్చి, కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. డాక్టర్ క్రిష్ణవేణి, రజిత, రాంపల్లి లీల, వల్లి, మాధవి, పద్మ, ప్రవీణ, సిహెచ్ శ్రీనివాస్, భాగ్యమ్మ భారతి, పోలినేని రామ్మోహన్ రావు, రాంపల్లి జైహింద్, ఉప్పు సత్యనారాయణ, మాలతి, కట్టెల నర్సింగ్ రావు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కాలుష్యరహిత సిటీగా హైదరాబాద్

(మొదటి తరువాయి)

ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## సైన్యం చేతులు కట్టేసి. పాక్‌తో సయోధ్య

(మొదటి తరువాయి)

కుట్రపన్నిన క్రూరమైన ఘటనగా పేర్కొన్నారు. సాయుధ దళాలను ఉపయోగించాలనుకుంటే.. బలమైన రాజకీయ సంకల్పం ఉండాలి. వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. కానీ.. ఆపరేషన్ సిందూర్ విషయంలో మన సైనికుల చేతులు కట్టేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సున్నితమైన వివరాలను దాయాదికి వెల్లడించారు. అర్ధరాత్రి 1.05 గంటలకు ఆపరేషన్ ప్రారంభమైందని.. 1.35కు పాకిస్థాన్‌కు ఫోన్ చేసి సైనికేతర లక్ష్యాలను ఛేదించామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారన్నారు. ఉద్రిక్తతలు పెంచే ఆలోచన లేదని దాయాదితో చెప్పామన్నారు. అంటే.. పాక్‌తో యుద్ధం చేసే ఆలోచన లేదని ఆయన చెప్పకనే చెప్పారని రాహుల్ గాంధీ విమర్శించారు. పాక్ విజ్ఞప్తి మేరకు యుద్ధాన్ని ఆపామని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు.. భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటివరకు 29 సార్లు చెప్పుకొన్నారు. ఇందిరా గాంధీలా ధైర్యం ఉంటే.. ట్రంప్ 'అబద్ధాలకోరు' అని, భారత్ యుద్ధవిమానాలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని ప్రధాని మోదీ లోక్‌సభలో ప్రకటించాలని రాహుల్ డిమాండ్ చేశారు. 'ఆపరేషన్ సిందూర్'కు ముందు అన్ని పార్టీలు ఏకతాటిపై నిలిచాయని, తాను పహల్గాం దాడి బాధిత కుటుంబాలను పరామర్శించినట్లు- తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అమానుషమని, ఈ దాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ప్రభుత్వానికి మద్దతు తెలిపాయని, ఇందుకు తాము గర్విస్తున్నామని రాహుల్ గాంధీ అన్నారు.హహల్గాం ఉగ్రదాడిలో పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపారని రాహుల్ అన్నారు. ఉగ్రదాడిలో పిల్లలు, యువకులు, వృద్ధులు చనిపోయారని, భార్య కళ్ల ముందే భర్తను కాల్చి చంపేశారని ఆవేదన వ్యక్తం చేసారు. విపక్షాలుగా దేశ భద్రత విషయంలో తాము ప్రభుత్వానికి అండగా నిలిచామని, ఆపరేషన్ సిందూర్‌కు ముక్తకంఠంతో మద్దతు తెలిపామని చెప్పారు.

## నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు వార్తలు అవాస్తవం..

(మొదటి తరువాయి)

మహద్ నిరాకరించడంతో అతడికి మత్తుమందు ఇచ్చి తీసుకునేందుకు నిమిష ప్రయత్నించింది. అయితే డోస్ ఎక్కువ కావడంతో మహద్ మరణించాడు.దాంతో యెమెన్ పోలీసులు నిమిషను హత్య కేసులో అరెస్ట్ చేశారు. ఆమె ముందుగా స్థానిక కోర్టు మరణశక్ష విధించింది. ఆ శిక్షను టాప్ కోర్టు సమర్థించింది. దాంతో ఈ నెల 16న నిమిషకు ఉరిశిక్ష అమలు చేయనున్నట్లు ప్రకటించారు. నిమిషకు శిక్ష తప్పించేందుకు చివరి నిమిషం వరకు ప్రయత్నించిన భారత ప్రభుత్వం.. ఇక తాను చేసేదేమీ లేదని చేతులెత్తేసింది. జూలై 16న అమలు చేయాల్సిన మరణశిక్ష చివరి నిమిషంలో వాయిదా పడింది.

## చిదంబరం జీ.. వారు పాక్‌కు చెందిన ఉగ్రవాదులేనని చెప్పడానికి ప్రూఫ్స్ ఉన్నాయి

(మొదటి తరువాయి)

పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారేనని రుజువు చేసే ప్రూఫ్స్ ఉన్నాయని వెల్లడించారు.'చిదంబరం జీ నిన్న ఓ ప్రశ్న లేవనెత్తారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచి వచ్చారని రుజువు ఏమిటని..? అడుగుతున్నారు. ఆయన ఎవరిని కాపాడాలనుకుంటున్నారు..? పాకిస్థాన్‌ను సమర్థించడం ద్వారా ఆయనకు ఏం వస్తుంది..? ఆపరేషన్ మహాదేవ్‌లో హతమైన ముగ్గురు పాక్‌కు చెందిన ఉగ్రవాదులే. అందుకు సంబంధించిన ఆధారాలు మా దగ్గర ఉన్నాయి. వారి దగ్గర పాక్‌లో తయారైన చాక్లెట్లు దొరికాయి. ఆ ముగ్గురి ఉగ్రవాదుల ఓటర్ వివరాలూ ఉన్నాయి. చిదంబరం పాక్‌కు క్లీన్‌చిట్ ఎందుకుఇచ్చారు..? పాకిస్థాన్‌ను కాపాడేందుకు వారు చేస్తున్న కుట్రను 130 కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు' అంటూ అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాజాసింగ్.. రా అంటే మళ్లీ వాలిపోతా

(మొదటి తరువాయి)

గోషామహల్‌లో ఉప ఎన్నిక రాదన్నారు. బీజేపీ పార్టీకి మాత్రమే రాజీనామా చేశానని, ఎమ్మెల్యేగా రాజీనామా చేయలేదని స్పష్టం చేశారు. బీజేపీ తన ఇల్లు అని, రాజా సింగ్ రా అంటే వెంటనే పార్టీలోకి వెళ్లిపోతాను అని రాజా సింగ్ చెప్పారు. పెన్ డ్రైవ్‌లో నా మీద ఫిర్యాదులు పంపించారు. పిర్యాదులు, సోషల్ మీడియా వార్తలతోనా రాజీనామాను పెద్దలు ఆమోదించారు. గోషామహల్‌లో ఉప ఎన్నిక రాదు. నేను పార్టీకి రాజీనామా చేశాను, ఎమ్మెల్యేగా రాజీనామా చేయలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్కడ ఉప ఎన్నిక జరగకుండా ఇక్కడ ఎలా జరుగుతుంది. ఉప ఎన్నిక వస్తుందని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పాత బట్టలు ఐరన్ చేసుకొని తిరుగుతున్నారు. కొందరు మా పార్టీ వాళ్లు కూడా తిరుగుతున్నారు. మూడేళ్లు ఎమ్మెల్యేను నేనే. మా పెద్దవాళ్లు పిలిస్తే ఢిల్లీ వెళ్లి మాట్లాడుతాను. అన్ని విషయాలు పార్టీకి చెబుతాను. చాలా మంది పార్టీని ఎందుకు విడిచి వెళ్లరు, ఇతర పార్టీల నుండి వచ్చిన వారు అవమానాలు ఎందుకు భరిస్తున్నారు.. ఇవన్నీ చెబుతాను. ఇవాళ లేకపోతే రేపు అయినా పిలుస్తారు అని అనుకుంటున్నా' అని ఎమ్మెల్యే రాజా సింగ్ తెలిపారు. నేను బీజేపీ హై కమాండ్‌ను కలిసేందుకు ప్రయత్నం చేస్తున్నాను. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మా అధిష్ఠానం పిలుస్తుందనే నమ్మకం ఉంది. వేరే పార్టీలో ఉండలేను, ఆ పార్టీలకి నేను మ్యాచ్ కాను. బీజేపీ నా ఇల్లు, రాజా సింగ్ రా అంటే వెంటనే పార్టీ లోకి వెళ్లిపోతాను. నా వెనుక ఎవరు లేరు. గతం లో 14 నెలలు బీజేపీ నుండి సస్పెండ్ అయ్యాను. నా శత్రువులు పార్టీలో ఉన్నారు, ఇతర పార్టీలో కూడా ఉన్నారు. నేను ఏ పార్టీలోకి వెళ్లినా ఆ పార్టీకి నష్టమే. టీ-డీపీ, శివసేన, జనసేన ఈ మూడు పార్టీలు మా అలియన్స్ పార్టీలే. ధర్మ ప్రచారం, నియోజకవర్గం ప్రజలే ఈ రెండే నా ముందున్న అంశాలు. నా లాంటి వాళ్ళు వస్తారు పోతారు, బీజేపీ ఉండాలి. తెలంగాణలో ఉన్న వారికి ఇవాళ కాకున్న రేపు అయినా బుద్ధి వస్తుంది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుంది' అని ఎమ్మెల్యే రాజా సింగ్ ధీమా వ్యక్తం చేశారు.

## 2025 జూలై 30,బుధవారం తెలుగు పంచాంగం




**మాసం - పక్షం**

**మాసం:** శ్రావణమాసం (శుక్లపక్షం)

**పుర్నిమంతా తిథి:** శుక్లపక్షం షష్టి - ఈ రాత్రి 12:46 నుంచి రేపటి ఉదయం 2:41 దాకా (Jul 30 12:46 AM - Jul 31 02:41 AM)

**నక్షత్రం**

**హస్త** -జులై 29 రాత్రి 7:27 నుంచి జులై 30 రాత్రి 9:53 వరకు

**చిత్త** -జులై 30 రాత్రి 9:53 నుంచి ఆగస్టు 1 ఉదయం 12:41 వరకు

**శుభ సమయాలు**

**బ్రహ్మ ముహూర్తం:** ఉదయం 4:22 - 5:10

**అమృతకళం:** సాయంత్రం 3:16 - 5:02

**అశుభ సమయాలు**

**రాహుకాలం:** మధ్యాహ్నం 12:22 - 1:58

**యమగండం:** ఉదయం 7:34- 9:10

**దుర్ముహూర్తం:** 11:13 AM - 12:07 PM


**వర్జ్యం:** రాత్రి 8:19 - 10:06

# భౌరంపేట్ బంగారు మైసమ్మ ఆలయ నూతన కమిటీకి ఎన్నిక



**దుండిగల్, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని భౌరంపేట్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయానికి నూతన కమిటీని ఈరోజు గ్రామ పెద్దలు, ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధి దిశగా సమిష్టిగా ముందుకు సాగేందుకు ఈ కమిటీ ఏర్పాటైంది.ఈ సందర్భంగా రంగారెడ్డి గౌరవ అధ్యక్షుడిగా, మిద్దెల యాదిరెడ్డి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా సురేందర్ రెడ్డి, మిద్దెల బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా నాచారం మురళీ యాదవ్, సర్గారి ధర్మారెడ్డి, కోశాధికారిగా మిద్దెల మల్లారెడ్డి, కార్యదర్శులుగా బెంబేడీ హన్మంత్ రెడ్డి, బైళ్ల గోపాల్, చింతకింది సురేష్ గారు ఎంపికయ్యారు.కార్యనిర్వాహక సభ్యులుగా నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటరామ్ సత్తిరెడ్డి, తలారి నాగరాజు, చింతా మల్లేష్, బెంబెడి మహేందర్ రెడ్డి, దమ్మగారి రాజిరెడ్డి, సుడె రాఘవరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నాచారం నరసింహా యాదవ్, మన్నే బాలారాజ్ గారికి అవకాశం కల్పించారు. కమిటీ సలహాదారులుగా కొమ్ము జీవన్, ఆకుల యాదయ్య, కుమ్మరి నాగభూషణం, బెంబెడి బసంత్ రెడ్డి, ఎర్రోళ్ల జంగారెడ్డి, పోషి మహేష్, గణేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పేదల అభ్యుదయానికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా!



**మహేశ్వరం, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంతో కొత్తగా 95.56 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేయడం హర్షణీయమని మహేశ్వరం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ అభిప్రాయపడ్డారు. గత 12 ఏళ్లలో కనీవినీ ఎరుగని రీతిలో పేదలకు న్యాయం చేయడం కాంగ్రెస్ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు.ఈ పథకం సోనియా గాంధీ దర్శన కథ నుండి ప్రేరణ పొందిందని, "ప్రతీ లబ్ధిదారునికి ఆరు కిలోల సన్న బియ్యం ఉచితంగా" అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మహేశ్వరం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేదల సమస్యలు తెలుసుకుంటూ అండగా నిలుస్తున్నారని సమతా ప్రకాష్ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు



**కరీంనగర్, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా తీగల గుట్టపల్లి గ్రామంలోని శ్రీమాతా మాణిక్యేశ్వరి ఆలయంలో మంగళవారం నాగుల పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నాగుపాము పుట్టల వద్ద మహిళలు సంప్రదాయ దుస్తుల్లో, కుటుంబ సభ్యులతో కలిసి పాలు పోసి, కొబ్బరికాయలు కొట్టి తల్లి మమ్ములను చల్లగా చూడాలని మొక్కుబడులు చెల్లించుకున్నారు.ఈ పండుగ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తి రసమయంలో మునిగిపోయాయి. పుట్టల వద్ద పసుపు, కుంకుమలతో అలంకరణలు, పూలతో పూజలు నిర్వహించి నాగదేవతకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. పిల్లల ఆరోగ్యం, కుటుంబ శాంతి, వంశాభివృద్ధి కోసం భక్తులు ప్రార్థనలు చేశారు.

# గరుడ పంచమి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఫరూఖ్ నగర్, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫరూఖ్ నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గరుడ పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, అగ్గనూర్ బస్వం, రఘు నాయక్, ప్రతాప్ రెడ్డి, సాయిఈశ్వర్ రెడ్డి, ఒగ్గు కిషోర్, కుమార్ గౌడ్, రాం భూపాల్, జంగారి రవి, మురళీమోహన్ (అప్పి), రాజేందర్ రెడ్డి, రవి కుమార్, శ్రీనివాస్ యాదవ్, వాసు, పలబట్ల బలరాజ్, గజావాడ నర్సింలు, బండారి రమేష్, శంకర్, జగన్, యదయ్య, మల్లా రెడ్డి, పురుషోత్తం రెడ్డి, యాదిగిరి యాదవ్, కృష్ణ రెడ్డి, సందీప్ గౌడ్, రాజు మంగ అశోక్, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, శేఖర్ గౌడ్, జయ ప్రకాశ్, కిషోర్ యాదవ్, దిలీప్, జగదీశ్, గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన నాగలింగేశ్వర ఆలయం



**ఎలిగేడు, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎలిగేడు మండలంలోని రాకలదేవ్ పల్లె (రాములపల్లె)లోని నాగలింగేశ్వర ఆలయం నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి, నాగలింగేశ్వరుని పుట్టలో పాలను పోసి "చల్లగా దీవించు" అంటూ నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజించారు. ఆలయ పరిసరాలు పసుపు, కుంకుమ, పుష్పాలతో నిండిపోయి ఆధ్యాత్మికతకు వేదికగా మారాయి. మహిళలు సంప్రదాయ వేషధారణలో పాల్గొనగా, చిన్నారులు ఉత్సాహంగా ఆలయ ప్రాంగణాన్ని నడుమ చలాకీతనం ప్రదర్శించారు. భక్తులు ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు చెల్లించుకుంటూ తమ మనోభావాలను వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కాసాల సంజీవరెడ్డి ముఖ్యపాత్ర వహించారు. ఆయనతో పాటు గ్రామస్థులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

# ప్రజా సమస్యల పై పోరాటానికి భాజపా పిలుపు




**నాగర్ కర్నూల్, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్ కర్నూల్ పట్టణంలో ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. పట్టణ అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన ఈ సమావేశంలో స్థానిక సమస్యలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్యంగా చర్చ కొనసాగింది. భవిష్యత్తులో బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి పార్టీలపై పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమం చేపట్టనున్నట్లు నేతలు స్పష్టం చేశారు. ఈసారి నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగురబెట్టడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలన నమ్మకాన్ని కోల్పోయినదిగా, అవినీతి, అక్రమాలయంగా మారిందని అభిప్రాయపడ్డారు. ప్రజలు అభివృద్ధి కోసం నూతన నాయకత్వాన్ని కోరుతున్నారని వ్యాఖ్యానించారు.సమావేశంలో వివిధ వార్డుల సమస్యలపై బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జులు, మండల కమిటీ సభ్యులతో సవివరంగా చర్చ జరిగింది. ప్రజల సమస్యలపై సమగ్ర ఆలోచన జరిపి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడానికి నేతలు కట్టుబడి ఉన్నారని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి టౌన్ ప్రెసిడెంట్ చెవ్వ ప్రమోద్ కుమార్, మాజీ మండలాధ్యక్షుడు ఎలిమె రాము, ప్రధాన కార్యదర్శి వారధి శీను, కొండ కింది జగదీశ్వర్ రెడ్డి, ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు హస్తం బాబు, మండల కమిటీ ఉపాధ్యక్షురాలు రేణుక, బూత్ అధ్యక్షురాలు కొండ కింది లక్ష్మి, మండల కమిటీ సెక్రటరీ బాలరాజ్, బూత్ అధ్యక్షులు పరశురాం, రాజు, శక్తి కేంద్ర ప్రబారి నరసింహ, మండల కమిటీ సభ్యులు గిరి, పర్వతాలు, కృష్ణ, ఇంద్రసేనారెడ్డి తదితరులు హాజరయ్యారు.

# వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ



**ఎలిగేడు, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండలంలోని దూళికట్ట గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల పండుగను గౌడ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో భక్తులు, ముఖ్యంగా మహిళలు ఇంటింటి నుండి బోనాలతో బయలుదేరి, బైండ్ల పూజారుల డప్పు చప్పుల నడుమ శివసత్తుల పూర్ణకాల సహాయంతో ఊరేగింపుగా గ్రామంలోని ప్రధాన రహదారి వెంటతాటి ఈత వనంలో ఉన్న ఎల్లమ్మ ఆలయానికి తరలి వెళ్లారు.ఆలయం వద్ద భక్తులు ప్రదక్షిణలు చేసి, బోనాలు సమర్పించారు. టెంకాయలు కొట్టి అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆత్మీయత, భక్తి, ఆధ్యాత్మికతల మేళవింపుతో ఈ పండుగ గ్రామాన్ని భక్తిరసమయంలో ముంచెత్తింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు భూసారపు నరసయ్య గౌడ్, ఉపాధ్యక్షులు పూదరి వెంకటేశం గౌడ్, గౌడ సంఘానికి చెందిన మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయారు



**మంచాల, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన బీజేపీ జెండా ఎగరాలని లక్ష్యంగా, మంచాల మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల కార్యశాల ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు నూకం రాజు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం కోల్పోయారని, హామీలు నిలబెట్టుకోలేక ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల మధ్య నుంచి పూర్తిగా అదృశ్యమైందని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపిటిసి, సర్పంచ్ స్థానాల్లో బీజేపీ విజయాన్ని సాధించాలనే ఉద్దేశంతో గడపగడపకు వెళ్లి ప్రచారం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి వెంకట్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దాన్నే భాషయ్య, మాజీ మండల అధ్యక్షులు మారగోని శ్రీశైలం, పాండాల జంగయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ చీవురాల పాండు, జనార్ధన్ రెడ్డి, యార రాజు, యాట రమేష్, బిక్ష పతి, గౌర వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి, కారింగు రాజు గౌడ్, జిల్లా, మండల సీనియర్ నాయకులు నిట్టు పాండు, ఐలయ్య, పూర్ణ చంద్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# షాలిని విద్యా సంస్థపై అక్రమ నిర్మాణాల ఆరోపణ




**తిమ్మాపూర్, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణకాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో షాలిని విద్యా సంస్థ (జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల) అనుమతి లేకుండా ప్రభుత్వ అసైన్డ్ భూమిలో భవనాలు నిర్మించిందని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఆరోపించారు.గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కర్రె శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తూ, సర్వే నెం. 574, 576లోని 15.17 ఎకరాల భూమిపై అక్రమ నిర్మాణాలు చేపట్టారని, పన్నుల విషయంలో తక్కువ కొలతలు చూపించి తక్కువ పన్నులు చెల్లిస్తున్నారని ఆరోపించారు. పీవోటీ-1977 చట్టానికి విరుద్ధంగా భవనాలు నిర్మించారని పేర్కొంటూ, అనుమతి లేని భవనాలను తక్షణమే కూల్చివేయాలని, సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# షాద్ నగర్‌లో గుర్తు తెలియని మహిళ మృతదేహం కలకలం



**షాద్ నగర్, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని లింగారెడ్డి గూడెం గ్రామం ఐడియల్ స్కూల్ సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న షాద్ నగర్ ఎస్సై సుశీల సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. 35 సంవత్సరాల వయస్సు ఉండవచ్చని భావిస్తున్న మహిళ శవం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉండగా, మృతి చెందిన నాలుగు నుంచి అయిదు రోజులు కావచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఆమె ఎరుపు రంగు చీర ధరించి ఉండగా, ఎడమ చేతికి గాజు, చెప్పులు కూడా లభ్యమయ్యాయి. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. మహిళ వివరాలు తెలిసినవారు వెంటనే షాద్ నగర్ పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.


# భాగ్యనగర్ ఫేస్ 1 లో కార్పొరేటర్ పాదయాత్ర



**హైదర్ నగర్, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ ఫేస్ 1 కాలనీలో సమస్యల పరిష్కారం కోసం కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కాలనీ వాసుల వినతుల మేరకు అన్ని విభాగాలతో చర్చించి అత్యవసర సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, కాలనీల అభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇన్‌స్పెక్టర్ మహదేవ్, స్ట్రీట్ లైట్ సుధాకర్, ఎస్ఎఫ్ఐ వెంకట రమణ, హార్టికల్చర్ దాసు, కాలనీ వెల్ఫేర్ సభ్యులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపండి.: మాజీ ఎమ్మెల్యే

–కందుకూర్ మండలంలోని ఇతర గ్రామాలను విలీనం చేయండి.
–మంత్రి శ్రీధర్ బాబుతో కేఎల్ఆర్, మల్ రెడ్డి రంగారెడ్డి, కోదండరెడ్డి భేటీ



**రంగారెడ్డి జూలై 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఫోర్త్ సిటీలో కందుకూర్ మండలంలో ఇతర గ్రామాలు, మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కోదండరెడ్డితో కలిసి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఐటీ శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ మినిస్టర్ క్వార్టర్స్ లో పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను శ్రీధర్ బాబుకు కేఎల్ఆర్, రంగారెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీ జీవో సవరణ, మహేశ్వరం మండలం, కందుకూర్ మండలంలోని ఇతర గ్రామాలను కలిపే విషయంలో సీఎం రేవంత్ రెడ్డి గారే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ప్రజాప్రతినిధులు, మహేశ్వరం, కందుకూర్ మండల ప్రజల అభిప్రాయాలపై ప్రభుత్వం సానుకూల ధోరణితో ఉందని కాంగ్రెస్ పెద్దలు తెలిపారు.

# విద్యా అభివృద్ధిలో అగ్రగామిగా నాగర్ కర్నూల్

– ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉత్తమ పీఎం శ్రీ పాఠశాలగా ఎంపికైన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, నైపుణ్యాల అభివృద్ధికి విద్య అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. చదువు కేవలం పుస్తకాల పట్ల ప్రేమ కాక, సమాజం పట్ల బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దే మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ఐదేళ్లపాటు అమలైన ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథక ఫలితంగా దేశవ్యాప్తంగా ఉత్తమ పాఠశాలలుగా గుర్తింపు పొందిన విద్యా సంస్థల్లో ఈ పాఠశాల ఒకటిగా నిలిచింది. నాగర్ కర్నూల్ విద్యా హబ్‌గా అభివృద్ధి చెందుతోంది అని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి వివరించారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ప్రారంభమైందని, త్వరలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి జరుగుతోందని తెలిపారు. పాఠశాలలకు అవసరమైన వసతుల కల్పన, ఉపాధ్యాయుల నియామకం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ,



జిల్లాలో 27 పీఎం శ్రీ పాఠశాలలు ఉన్నాయని, మరిన్ని పాఠశాలల ఎంపికకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సానుకూల విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పనిచేయాలని సూచించారు. అనంతరం, విద్యార్థులు నిర్వహించిన మార్చ్ పాస్ట్‌ను ప్రశంసించిన ఎమ్మెల్యే తన స్కూల్ డేస్ గుర్తుకు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల అమెరికా పర్యటనలో అక్కడ ఉద్యోగస్థులుగా ఉన్న ఈ పాఠశాల మాజీ విద్యార్థులను కలవడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, ప్రధానోపాధ్యాయురాలు లత, మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 12 ఏళ్ల నిరీక్షణకు ప్రజా ప్రభుత్వం అండ

–పాండురంగారెడ్డి

**కందుకూర్,జులై 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రములో నిర్వహించిన విలేఖరులక సమావేశంలో
రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అందుగుల సత్యనారాయణ కందుకూరు మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మూల హనుమంత్ రెడ్డి మండల ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు సభావత్ గణేష్ నాయక్ ఎగ్గడి కృష్ణ వుండెల బాబురావు గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, గూడూరు మధుకర్ రెడ్డి, మహేందర్ కుర్మా సుధాకర్ రెడ్డ,దుర్గ ప్రసాద్ లు మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందిని గత పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇయ్యక పోగా 10 లక్షలకు పైగా పాత కార్డులు రద్దు చేసి పేదలకు తీవ్ర అన్యాయం చేసి నిసిగ్గుగా నేడు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరు లక్షలకు పైగా నూతన రేషన్ కార్డులు



ఇచ్చామంటూ చిలుక పలుకులు పలుకుతాన్నారని అన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అందిన కాడికి దోచుకుందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఒకే సారి 5 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తూ నూతన రేషన్ కార్డుల మంజూరు నిరంతర పక్రియగా కొనసాగించాలని ప్రజా ప్రభుత్వం నిర్మాయించిందని అన్నారు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ప్రతి పేద కుటుంబానికి చేయూతనందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని వారు అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారు అన్నారు.

# మున్సిపాలిటీల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



**షాద్‌నగర్, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్‌నగర్‌లోని బీజేపీ కమిటీ సమావేశంలో రాష్ట్ర నేతలు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని, కొత్త కమిటీ సభ్యులను సన్మానించారు. శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "11 కోట్ల సభ్యత్వం కలిగిన ప్రపంచంలో అతిపెద్ద పార్టీ బీజేపీ. మోడీ పాలన వల్ల ట్రిబుల్ తలాక్ రద్దు, రామమందిర నిర్మాణం, ఎన్ఆర్సీ వంటి నిర్ణయాలు దేశానికి మేలు చేశాయి" అన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ "పేదల సంక్షేమం కోసం మోడీ చేపట్టిన పథకాలు ప్రజల్లోకి చేర్చాలి. బీజేపీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ పాఠశాలలో 31న ఇంటర్మీడియెట్ స్పాట్ అడ్మిషన్లు.

**వెల్దండ,జులై 29( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో రెసిడెన్షియల్ బాలికలపాఠశాలలో ఇంటర్మీడియేట్ లో ఎంపీసీ, బైపీసి గ్రూపులలో, మిగిలిపోయిన సీట్లకుగాను ఈ నెల 31వ స్పాట్ అడ్మిషన్లు రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణ రత్నం పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రెసిడెన్షియల్ బాలికల పాఠశాల లో ఆమె ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో



మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు గురుకుల పాఠశాల వద్ద విద్యార్థుల పేర్లను నమోదు చేయించుకోవాలి, స్పాట్ అడ్మిషన్ల కోసం విద్యార్థులకు సంబంధించి అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లతో రావాలని తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో నాగపంచమి వేడుకలు

**నల్లబెల్లి,జులై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నేడు నాగ పంచమి సందర్భంగా మండల కేంద్రంలోని అభయ నాగేంద్ర స్వామి ఆలయంలో విశేష పూజలతో భక్తులు ఘనంగా నిర్వహించారు . శ్రావణమాసం శుద్ధ పంచమి రోజున నాగ పంచమి అంటారు నేడు నాగదేవతను పూజించిన వారికి సంవత్సరం పొడుగునా ఏ సమస్యలు లేకుండా



అన్ని సవ్యంగా నెరవేరుతాయని అంత అనుకూలంగా ఉంటుందని నమ్మకం ఇంటి గడప పూజ గదిని పసుపు కుంకుమలు పుష్పాలతో అలంకరించుకొని నాగదేవత ప్రతిమకు నీటితో పాలతో అభిషేకం చేసి పెరుగును నైవేద్యంగా పెడతారు పూజ అయ్యాక బ్రాహ్మణుడికి తాంబూలం పానకం వడపప్పుతో సహా నాగ ప్రతిమను దానంగా ఇవ్వడం సాంప్రదాయం నాగపంచమి రోజంతా ఉపవాసం ఉండి రాత్రి జాగరణ చేసిన వారికి నాగరాజులు అనుగ్రహిస్తారని పురాణాలు చెబుతున్నాయి అంతే కాకుండా పాపాల నుండి విముక్తి లభిస్తుందనీ సర్ప భయం తొలగి పోతుందని విశ్వాసం పుట్ట ముందు, ఉసిరి చెట్టు కింద నాగ దేవుళ్ళ విగ్రహాలకు పాలతో అభిషేకం నిర్వహించి ధూప దీప నైవేద్యాల తో పాటు భక్తులు మొక్కులు సమర్పించి. ఇంట బయట చేను చెలక ఎక్కడైనా ఎవరికి ఏ హాని తలపెట్టకుండా అందరిని చల్లగా చూడు తండ్రి అని భక్తులు వేడుకున్నారు. వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు .

## గంగాధర మండలంలో మంచినీటి బోర్ల ప్రారంభోత్సవం

**గంగాధర, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గంగాధర మండలం మంగపేట, గోపాల్ రావుపల్లి గ్రామాల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారి సహకారంతో తాగునీటి బోర్ల ప్రారంభోత్సవం ఈరోజు నిర్వహించారు. గ్రామ ప్రజలు తాగునీటి సమస్య




పరిష్కారానికి చొరవ చూపిన ఎంపీ బండి సంజయ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్, ఉపాధ్యక్షులు గుండెల్లి మల్లేశం, జిల్లా బీజేపీ నాయకులు పెంచాల రాములు, మాజీ ఉపసర్పంచ్ కార్తీక్, బైరి ప్రభాకర్ రెడ్డి, సుంకరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

- లక్ష్యం

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

మిషన్

- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

# బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్1 నూతన కమిటీ ఏర్పాటు





బడంగ్పేట్ జులై 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ కార్యాలయంలో, రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ రాజ భూపాల్ సహకారంతో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్1 నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అందెల శ్రీరాములుని మరియు రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ నాయకులను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ %-% "పార్టీని మరింత బలపరిచే దిశగా కృషి చేయాలని, వచ్చే ఏ ఎన్నికలైనా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసేలా ముందుకు సాగాలని" పిలుపునిచ్చారు. నూతనంగా నియమితులైన బాధ్యతలు:కార్పొరేషన్ ఉపాధ్యక్షులు: క్యారగారి అరవింద్, గుజ్జుల పద్మారావు, అగ్రిసెట్టి సైదులు, ఎ. నర్మదా ప్రధాన కార్యదర్శులు: రావుల మల్లేష్, కొంతం మురళీధర్ రెడ్డికోశాధికారి: అర్చన కార్యదర్శులు: ఎం. ప్రవీణ్ గౌడ్, చైతన్య శెట్టి, ఎస్. రామచందర్, పి. పద్మజ కార్యవర్గ సభ్యులు: మోర మహేందర్, వి. మౌనిక, సిహెచ్. స్నేహ, బి. అభిలాష్ రెడ్డి, బిల్లీ గణేష్, కే. కుమార్, దారా సంతోష్, ఎస్. లక్ష్మణ్, గడ్డం మధుతేజ నియమితులయ్యారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, నడిగూడ యాదగిరి, కార్పొరేటర్లు అనిత ప్రభాకర్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మోతిలాల్ నాయక్, నవార్ శ్రీనివాస్ రెడ్డి, మంగపతి నాయక్, చిత్రం శ్రీనివాస్, రేసు నరసింహారెడ్డి, పెరమని నరేష్ యాదవ్, ఈరంకి వేణు గౌడ్ శ్రీనివాస్ నాయక్, మీనాక్షి, తీగల సురేందర్ రెడ్డి, రంగనాథ్, గణేష్ గౌడ్, అంతడుపుల మహేందర్, బంగారు రాహుల్, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చింతనోపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ




అమ్రాబాద్, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్) నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని చింత నోపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకానికి భూమి పూజ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు రాజగోపాల్ పాల్గొని, "ఇది పేద ప్రజలకు గొప్ప వరం%ొా% ఇందిరమ్మ ఇండ్ల ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే" అని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశానుసారం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసి, ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆనంద్, గ్రామ పంచాయితీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎలిగేడు పోలీస్ స్టేషన్‌కు ప్రింటర్ అందజేత



ఎలిగేడు, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్) ఇటీవల నూతనంగా ఏర్పాటైన ఎలిగేడు పోలీస్ స్టేషన్కు మంగళవారం శ్రీ రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ వారు ప్రింటర్‌ను అందజేశారు. స్టేషన్ అవసరాల నిమిత్తం అందించిన ఈ సహాయాన్ని ఎస్సై టి. సత్యనారాయణ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ ప్రొప్రైటర్ కేశెట్టి రాఘవేంద్ర, ఆర్యవైశ్య మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు, ఫర్టిలైజర్ సిబ్బంది వెంకట్ రెడ్డి, శ్రావణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి



సరూర్ నగర్ జులై 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధి సరూర్నగర్ డివిజన్లో...నిన్న రాత్రి సోమవారం రోజున తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాలుతొట్టెల/ ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా మన బోనాలు నిలుస్తాయని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. డప్పుల దరువుకు అనుగుణంగా విన్యాసాలు.. శివసత్తులు పూనకాలు.. తొట్టెల, ఫలహారపు బండ్ల ఊరేగింపు, బోనాల ఉత్సవాలు సరూర్నగర్ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్పల్లి అశోక్ కుమారుడు మానస్ ఆధ్వర్యంలో కన్నుల పండువగా జరిగాయి.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి బస్తీతో ఆషాఢం, శ్రావణం రెండు మాసాల పాటు ప్రతి ఇంట్లో బోనం అమ్మవారికి సమర్పించుకుని తల్లికి పూజలు నిర్వహించి పిల్లలు, కుటుంబం, రాష్ట్రం చల్లగా ఉండేలా, పాడి పంటలతో ఏ కష్టాలు లేకుండా జీవించే భాగ్యం కలగాలని ఆనాదిగా ప్రతి సంవత్సరం బోనాల పండుగనునిర్వహించుకుంటున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు భక్తులు, అభిమానులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా నిల్వలపై తనిఖీ



శ్రీనివాస ట్రేడర్స్,

మాడుగుల, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్) మాడుగుల మండలంలోని గ్రోమోర్ సెంటర్, శ్రీనివాస ట్రేడర్స్, ఇర్విన్ సూర్య అగ్రి షాప్‌లలో యూరియా నిల్వలను అధికారులు పరిశీలించారు. మండలంలో 130 టన్నుల యూరియా అందుబాటులో ఉండగా, రేపు 50 టన్నుల యూరియా చేరనున్నది. అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ అధికారి డి. అరుణకుమారి హెచ్చరించారు.

## అమ్రాబాద్, పదర మండలాల్లో రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



అమ్రాబాద్/పదర, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్) అమ్రాబాద్, పదర మండలాల్లో అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తూ అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ నేతృత్వంలో MK గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి అమ్రాబాద్ మండలంలో 2373, పదర మండలంలో 1123 కార్డులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రేషన్ కార్డులు అప్లై చేసిన 24 గంటల్లోనే జారీ చేస్తున్న ఏకైక ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే" అని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపఎన్నికల సమయంలో మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చిందని, అభివృద్ధి శూన్యంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలులో భాగంగా రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రైతు బీమా, ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలను ప్రజలకు అందిస్తోందని తెలిపారు. "ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై, రెవెన్యూ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పని చేసిన వారికే పదవులు: కేఎల్‌ఆర్

-రేపటి లోగా ఆశావాహుల పేర్లు ఫైనల్ చేయాలి.

-గ్రామ, బూత్ కమిటీల మార్పులు- చేర్పులపై స్థానిక నాయకులు చర్చించాలి



మహేశ్వరం జులై 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో..పార్టీ పదవులు, నామినేటేడ్ పోస్టులు ఆశించే కాంగ్రెస్ ఆశావాహులు తమ పేర్లను రేపటి లోగా అందజేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఇప్పటికే పేర్లు ఇచ్చిన కాకుండా ఇంకా ఇవ్వని తుక్కుగూడ కార్యాలయంలో తన వ్యక్తిగత సిబ్బందికి అందజేయాలని కేఎల్ఆర్ సూచించారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారని కిచ్చెన్న చెప్పారు. ఆశావాహులు లిస్ట్ ను రెండ్రోజులుగా నటరాజన్ అందజేస్తామని... అందువల్ల ఎవరైనా పదవులు ఆశిస్తే వెంటనే తమ పేర్లను కార్యాలయంలో అందజేయాలని లక్ష్మారెడ్డి సూచించారు.జిల్లా పదవులు, బ్లాక్ కాంగ్రెస్, మండల, డివిజన్ కాంగ్రెస్, అనుబంధ సంఘాల పదవులు సహా ఇప్పటికే ఉన్న గ్రామ కమిటీలు, బూత్ కమిటీల మార్పులు-చేర్పులపై గ్రామస్థాయి నాయకులు చర్చించి ఫైనల్ లిస్ట్ ను తీసుకురావాలని కేఎల్ఆర్ కోరారు.

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



అమ్రాబాద్,జూలై 29( నీలగిరి ఎక్స్ప్రెస్) అమ్రాబాద్ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అనంతరం రహదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రోడ్డు కాంట్రాక్టర్లను, పంచాయతీ రాజ్ శాఖ, అధికారులను ఆదేశించి న టిపిసిసి ఉపాధ్యక్షులు మరియు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ శివాలయంలో మహా కుంభాభిషేకం



రామగుండం, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్) రామగుండం 8వ కాలనీలోని విశ్వకర్మ శివాలయం 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 1116 కాలశాలతో మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె భక్తిశ్రద్ధ, ఆలయ అభివృద్ధికి ఇచ్చిన ప్రోత్సాహం భక్తులను ఆకట్టుకుంది.పూజా కార్యక్రమంలో ప్రముఖులు, భక్తులు, స్వచ్ఛంద సేవకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నిర్వాహకుల కృషికి అభినందనలు.

## మాచర్లలో బోనాల పండుగకు ఎమ్మెల్యే నారాయణరెడ్డి, ఠాగూర్ బాలాజీ హాజరు




**కల్వకుర్తి, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. పండుగ సందర్భంగా గ్రామంలో సంప్రదాయ ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, మహిళల బోనాల నైవేద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వెల్దండ మండల సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఎండి రషీద్, మల్లేష్, మండల నాయకులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**యాదాద్రి,జులై 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని,ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఓపీ,రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు,విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రి లోని అన్ని రూమ్ లని పరిశీలించారు. ఆసుపత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి జబ్బు నయమయ్యేందుకు మందులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు,వాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్పుటం టెస్ట్ తీసుకోవడానికి టెక్నీషియన్స్ లేక ఇబ్బంది భువనగిరి ఆసుపత్రికి కి పంపవలసి ఉంటుందని వైద్యులు కలెక్టర్ తెలియజేయడంతో వెంటనే డి.ఎం.ఎచ్ ఓ తో మాట్లాడి వెంటనే టెక్నీషియన్ తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## మోటకొండూరు మండలంలో ఘనంగా నాగుల పంచమి



**మోటకొండూరు,జులై 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మోటకొండూరు మండలంలోని అన్ని గ్రామాలలో నాగుల పంచమి పండుగ వేడుకలను ఘనంగా మహిళా సోదరీమణులు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తమ పుట్టింటికి రావడం ఆనవాయితీగా పూర్వీకుల నుండి వస్తోంది. పంచమి పండుగ వచ్చిందంటే పెళ్లిలు చేసి అత్తగారింటికి పంపిన అమ్మాయిల తల్లిదండ్రులు తిరిగి తమ బిడ్డను పండుగ సందర్భంగా గ్రామాలకు ఆహ్వానించి వారికి పుట్టింటి సారే పెట్టి గౌరవించడం ఇక్కడి ప్రాంతం వాసుల సాంప్రదాయం. ఈ సందర్భంగా గ్రామాలలో మహిళలు కొత్త బట్టలు ధరించి పాము పుట్టలు దగ్గరికి వెళ్లి పూజలు చేసి పుట్టలో పాలు పోస్తారు. ఇంటి వద్ద కూడా పాము ఆకారంలో గోడలకు చిత్రాలు వేసి వాటి కి వెండితో చేసిన పాముఖండ్లను అతికించడం వాటికి పూజలు చేస్తూ నైవేద్యాలు అందిస్తారు. అనంతరం వారి సహోదరులకు పాలతో ఒకసారి నీళ్లతో ఒకసారి కళ్ళను కడగడం జరుగుతుంది. అనంతరం సహోదరులు వారి అక్క చెల్లెల్లు అన్నదమ్ములకు ఆశీర్వాదం ప్రసాదించి మిఠాయిలు తినిపించుకుంటారు. పండుగ సందర్భంగా గ్రామాలలో సాయంకాలం సమయంలో మహిళలందరూ ఒకచోటకు చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో ఒకరికి ఒకరు అలై బలై చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు.

## యాదాద్రి జిల్లాలో దారుణ ఘటన.. భూ తగాదాలో వ్యక్తి హత్య



**యాదాద్రి,జులై 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భువనగిరి మండల పరిధిలోని వడపర్తిలో వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. గత మంగళవారం సాయంత్రం తోటకూరి భాను అనే వ్యక్తిని వడపర్తి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆయనను గొడ్డలితో నరికారు. దీంతో తీవ్ర గాయాల పాలైన ఆయనను సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో సోమవారం తెల్లవారుజామున 3:30 నిమిషాలకు మృతి చెందాడు. అంతకుముందే భూమికి సంబంధించిన పంచాయతీ ఉండటంతో గత మంగళవారం కావాలని పంచాయతీ పెట్టుకుని మృతుని అన్న మల్లయ్యపై తోటకూరి మల్లేష్ తండ్రి బాల నర్సయ్య ఇంకొంత మందితో కలిసి పంచాయతీ పెట్టారు. తోటకూరి బాలయ్య కుమారుడు అజయ్ మృతుడి మల్లేష్ ను బైక్ మీద ఎక్కించుకుని పంచాయితీ జరిగిన స్థలంలో తీసుకుని వెళ్లగా.. ఉద్దేశ పూర్వకంగానే మల్లేష్ తల్లి శంకరమ్మతో గొడ్డలి తెప్పించుకొని వెనుకనుండి వచ్చి ఎలాంటి సంబంధం లేని భానుపై దాడి చేశారు. దీంతో ఆయనను హుటాహుటిన హైదరాబాద్ లోని యశోద ఆస్పత్రికి తరలించారు. అనంతరం చికిత్స అందించారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున ఆయన మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. భాను మృతికి కారణమైన వారందరిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా మృతుని భార్య శ్రీలత ఇద్దరు కుమారులు అనిల్ కుమార్, కన్నయ్యలు ఉన్నారు. వడపర్తి స్టేజి వద్ద రాస్తారోకో.. మృతుని భాను కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ మహిళలు జగదేవ్పూర్ భువనగిరి ప్రధాన రహదారి వడపర్తి స్టేజి వద్ద రాస్తారోకో నిర్వహించారు.

## మూర్మూర్ ఎత్తిపోతల ప్రారంభోత్సవానికి భారీ ఏర్పాట్లు



**రామగుండం, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండల కేంద్రంలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఆగస్టు 3న ఉదయం 10 గంటలకు మూర్మూర్ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరుకానున్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజి రెడ్డి మండలంలోని గ్రామాల్లో పర్యటించి, బ్రాహ్మణపల్లి, ఆకెనపల్లి, ఎగ్లాస్‌పూర్, పొట్యాల, ఇస్సంపేట, మద్దిర్యాల, సోమనపల్లి గ్రామాల రైతులకు ఆహ్వానం అందించారు. ఈ పథకం ద్వారా అంతర్గాం, పాలకుర్తి మండలాల్లోని రైతులకు సాగునీరు అందనుండటంతో ఆనందం వ్యక్తమవుతోంది. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతీ గ్రామం నుండి ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధూళికట్ట సతీష్, గొంతి వంశీ కృష్ణ, ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి



**యాదాద్రి,జులై 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మెనూ ప్రకారం మంచి రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులకు మెనూ ప్రకారం అందించే భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించి, విద్యార్థులకు భోజనం వడ్డించారు. పాఠశాలకు ఎంతమంది విద్యార్థులు వచ్చారని, వారందరికీ సరిపోను వంట చేశారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా ఎన్ని అడ్మిషన్స్ వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధముగా బోధించి వెనకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యార్థులను చదివించి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత శాతం పొందేలా కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వనపర్తి పట్టణ టి డబ్ల్యూ జె ఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు



**వనపర్తి,జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని టీఎన్జీవో సమావేశ మందిరంలో వనపర్తి పట్టణ నూతన కార్యవర్గ కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులుగా కడమంచి శేఖర్, కార్యదర్శిగా సురేష్, కోశాధికారిగా సిరిగిరి శివ ఎంపికయ్యారు,ఉపాధ్యక్షులుగా ఎండి ముజ్జు, చాంద్ పాషా, గౌరవ సలహాదారులుగా బంకల రవి, ఎర్రమన్న బాలరాజ్ లు నియమించబడ్డారు. నూతన కమిటీని అధ్యక్షులు స్వామి శాలువాలతో సన్మానించి వారికి దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూవనపర్తి జిల్లాలో14 మండలాల్లో కమిటీలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. త్వరలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఏర్పాటు కూడా జరుగుతుందని ఆయన అన్నారు. టి డబ్ల్యూ జె ఎఫ్ ఫెడరేషన్ నేడు జిల్లాలోని పెద్దజర్నలిస్టుల సంఘంగా అవతరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి పవన్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి నిరంజన్, జిల్లా ఉపాధ్యక్షులు శివన్న యాదవ్, రవికుమార్, సుజిత్ జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ చెన్నయ్య,వనపర్తి జిల్లా జర్నలిస్టు తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## "ప్రజా పాలన - ప్రగతి బాట"లో సంక్షేమానికి కొత్త ఊపిరి

**సిద్దిపేట, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి బాట" కార్యక్రమం కింద సిద్దిపేట పట్టణం, చిన్నకోడూర్, నంగునూరు మండలాల్లో రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సిద్దిపేట కొండ మల్లయ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. మహిళల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. 'ఇంద్రం బిల్లులు' పథకం ద్వారా నిరుపేదలకు న్యాయం జరుగుతోందని హామీ ఇచ్చారు. చిన్నకోడూర్ మండల కేంద్రంలోని ముదిరాజ్ పెద్దమ్మ ఫంక్షన్ హాల్‌లో కూడా రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో మోసపోయిన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తోందని, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల రేషన్ కార్డులు జారీ చేశామని తెలిపారు.



నంగునూరు మండలంలోని శ్రేష్ట ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్య, ఆరోగ్య రంగాల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు వడ్డీ లేని రూ.26 కోట్ల రుణాలు, సన్న బియ్యం పంపిణీకి రూ.9,000 కోట్ల నిధులు కేటాయించడం ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మహిళలు, లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం




ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

# జ్యోతి నగర్ పార్కును అభివృద్ధి చెయ్యాలి



**కరీంనగర్, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జ్యోతి నగర్ శివ థియేటర్ వెనుక ఉన్న పార్కును ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కోరుతూ, రాగి సత్యనారాయణ, లాల మురళి మంగళవారం అడిషనల్ కమిషనర్ సువార్తకి దరఖాస్తు అందజేశారు. సీసీ కెమెరాలు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ధర్నా కి పిలుపు



**కరీంనగర్, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ డిఇఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆగస్టు 1న కలెక్టరేట్ వద్ద ధర్నా విజయవంతం చేయాలని యుఎస్పీసి నేతలు పిలుపునిచ్చారు. పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ విడుదల, అర్హతలేని డీఈఓల తొలగింపు, ఖాళీ పోస్టుల భర్తీ తదితర అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో ఆగస్టు 23న మహాధర్నా నిర్వహించనున్నారు.
ఈ కార్యక్రమంలో వి. రాజిరెడ్డి, కె. నారాయణ రెడ్డి, ఆవాల నరహరి, చంద్రమౌళి, జావేద్, రాంమోహన్, శ్రీనివాస్, మానుపాటి రాజయ్య, హుమేరా జబీన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ఓబీ పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం



**కరీంనగర్, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ తీగలగుట్టపల్లి వద్ద 154 కోట్లతో నిర్మించాల్సిన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు భూసేకరణ జాప్యం కారణంగా నిలిచిపోయాయని బీజేపీ నేత యాదగిరి సునిల్ రావు ఆరోపించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో నిధులు మంజూరైనా, రాష్ట్ర ప్రభుత్వం కాన్కరెన్స్ రిపోర్ట్ ఇవ్వకపోవడం వల్లే సమస్య తలెత్తిందని కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. పనులు వేగవంతం చేయాలంటే 20 రోజుల్లో భూసేకరణ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తపస్ కృషి




**రామడుగు, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని పాఠశాలల్లో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు మాట్లాడుతూ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ మల్క కొమురయ్య సహకారంతో తపస్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. మౌలిక వసతుల కల్పన, ఆరోగ్య కార్డులు, హెచ్ఎం పోస్టులు, పదోన్నతులు, సిపిఎస్ రద్దు, పిఆర్సీ అమలు వంటి అంశాలపై తపస్ పోరాటం కొనసాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తపస్ సభ్యత్వాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో వీ కరుణాకర్ రావు, ప్రేమ్ చంద్రారెడ్డి, కే. ఐలయ్య, ఎం. రాజశేఖర్, ఉప్పు తిరుపతి, హనుమాన్లు, జానకి దేవి, హరి ప్రియ, ప్రశాంత్ కుమార్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే అభివృద్ధికి పునాది






*హరిత తెలంగాణ - అభివృద్ధి తెలంగాణ*
*- డా. లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి*
*(జాతీయ సలహాదారు - పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి,*
*చైర్మన్ - లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్)*



పర్యావరణ పరిరక్షణ అనేది భవిష్యత్ తరాల కోసం మనము చేయవలసిన పెద్ద పెట్టుబడి. ఈ అంశాన్ని మన పాలకులు ఎప్పటికప్పుడు గుర్తించి ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రకటిస్తున్న ప్రణాళికలు, అమలు చేస్తున్న చర్యలు అభినందనీయమైనవే కాక ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా ఉన్నాయి. హైదరాబాద్ నగర అభివృద్ధి వ్యవస్థను పర్యావరణ అనుకూల దిశగా మలచాలన్న ప్రభుత్వ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా నగర శ్వాసను పీల్చేస్తున్న కాలుష్యకారక పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్ వెలుపలికి తరలించాలన్న ముఖ్యమంత్రి ఆదేశం, నగర వాతావరణాన్ని స్వచ్ఛంగా ఉంచే దిశగా చారిత్రక నిర్ణయం. ఇదే వేళ మూసీ నదీ పునరుద్ధరణ, మిరాలం చెరువు అభివృద్ధి, నెహ్రూ జూ పార్క్ విస్తరణ, పాతబస్తీ మెట్రో రైలు పొడిగింపు వంటి పర్యావరణ, మౌలికాభివృద్ధి ప్రాజెక్టులకు సీఎం శ్రీ రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టిన తీరు ప్రశంసనీయమైనది. ఇవన్నీ కేవలం శిలాఫలకాల ప్రాజెక్టులు మాత్రమే కాదు ప్రజల ఆరోగ్యం, నగర జీవన ప్రమాణాలు, ఆర్థిక వ్యవస్థను సమన్వయంతో ముందుకు నడిపే శాశ్వత ప్రణాళికలు. ముఖ్యంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, కేబులింగ్, మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల వ్యవస్థ వంటి మౌలిక వసతులపై చూపుతున్న నిఖార్సైన దృష్టి ప్రజా ఆరోగ్యానికి పునాదిగా నిలుస్తోంది. ఇక సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, నిర్మాణ వ్యర్థాల నియంత్రణ, పర్యావరణ నిబంధనల అమలు వంటి చట్టపరమైన చర్యలు నగరాన్ని క్రమబద్ధీకరించడంలో కీలక ఘట్టాలుగా మారుతున్నాయి. ఇవన్నీ కేవలం హరిత నిర్మాణాలకు కాక, గ్రీన్ మెట్రో పాలిటన్ దిశగా నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికాబద్ధమైన పయనానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఇవన్నికంటే మరింత విలువైనది రాష్ట్ర సంస్కృతికి అద్దం పట్టే వారసత్వ కట్టడాల పరిరక్షణ. కులీ కుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను బలోపేతం చేసి, గతాన్ని గౌరవిస్తూ భవిష్యత్ నిర్మాణానికి స్థానం కల్పిస్తున్న ప్రభుత్వ సంకల్పం, ఒక సంకేతాత్మక సంస్కృతిక శ్రద్ధకు ఉదాహరణ. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి తరఫున, తెలంగాణ రాష్ట్ర పౌర సమాజం తరఫున ముఖ్యమంత్రి గారికి మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. హరిత తెలంగాణ సాధనకు ఇది ఆరంభం మాత్రమే%౮౨% ఈ దిశగా ప్రతి పౌరుడు బాధ్యతగా ముందడుగు వేస్తేనే ప్రకృతిని రక్షించగలం.

# సొంత తమ్ముడే కాల యముడు

-పెంజర్ల అక్క రిషితను చంపిన కేసులో తమ్ముడు అరెస్ట్
-తన ప్రియుడితో ఫోన్లో మాట్లాడుతున్నందుకు హత్య
-నిందితుని అరెస్టు... రిమాండ్ కు తరలింపు




**కొత్తూరు, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తను ప్రేమించిన ప్రియునితో ఫోన్లో మాట్లాడినందుకు ఆమె జీవితం అంతమయ్యింది. కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలన మర్డర్ గా నమోదైన పెంజర్ల గ్రామానికి చెందిన రుచిత హత్యగావింపబడడం, ఒక్క రోజులోనే పోలీసులు నిందితుని అరెస్టు చేయడం జరిగింది. హత్య జరిగిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం మృతురాలు రిషితను గత మూడు సంవత్సరాల క్రితం తన సొంత గ్రామానికి చెందిన ఈర్ల పల్లి దినేష్ ప్రేమించినాడు. అట్టి విషయం మృతురాలు రిషిత తల్లి తండ్రులకు తెలియగా పంచాయతీ పెట్టి మాట్లాడగ మరో సారి వెంటపడరాధని చెప్పగా అప్పటి నుండి వారు మాట్లాడుకోకుండా వున్నారు. నిన్న తేదీ 28.07.2025 నాడు తల్లి తండ్రులు పనికి వెళ్ళగా ఇంట్లో మృతురాలు మరియు తన తమ్ముడు 19 సంవత్సరాలు గల రోహిత్ వుండగా మృతురాలికి దినేష్ ఫోన్ చేసి మాట్లాడుతుండగా, రోహిత్ చూసి మళ్ళీ అతనితో ఎందుకు మాట్లాడుతున్నావు అని గొడవ పెట్టుకొని గొంతు పిసికి, ఏదో వైరు తో గొంతు చుట్టూ బిగించగా చనిపోయినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లుగా పోలీసులు తెలిపారు. రిషిత తండ్రి ఫిర్యాది దారుడు దేశాల రాఘవేందర్ తన కుమారుడైన రోహిత్ పై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి నర్సింహా రావు విచారణ చెప్పట్టినారు. ఇట్టి కేసు విచారణ లో ప్రత్యేక బృందాలని ఏర్పాటు చేసి నిందితున్ని ఈరోజు తేదీ 29.07.2025 నాడు 11:20 నిమిషాలకు కొత్తూరు టౌన్ లోని పెంజర్ల ఎక్స్ రోడ్ దగ్గర లో పట్టుకొని పిఎస్ కి తీసుకుని రాగా నింధితుడు తన అక్క దినేష్ తో తరచుగా ఫోన్ లో మాట్లాడటం ద్వారానే బైడింగ్ వైరు తో గొంతుకు బిగించి లాగి చంపినానని ఒప్పుకోవడం తో రిమాండ్ కి తరలించనైనదని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి.నరసింహారావు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లపై బండి సంజయ్ వ్యాఖ్యలు అర్థరహితం

**కరీంనగర్, జూలై 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీ రిజర్వేషన్లను "ముస్లిం డిక్లరేషన్"గా అభివర్ణించిన కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు తీవ్ర ఆందోళనకు దారితీశాయి. కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, బీజేపీ నాయకులు బీసీల హక్కులను రాజకీయ ప్రయోజనాలకు తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను అమలుచేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కుల గణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆంజనేయులు వ్యాఖ్యానించారు. ఇది దేశవ్యాప్తంగా చర్చకు దారితీయగా, బీజేపీ మాత్రం మౌనంగా ఉండటం ఆవేశాన్ని కలిగిస్తోంది. బీజేపీకి చెందిన ఎనిమిది మంది ఎంపీలను తెలంగాణ ప్రజలు గెలిపించారని, వారిని కలుపుకుని బీసీలకు సమర్థవంతమైన రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్రంలో ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందన్నారు.




కానీ బండి సంజయ్ ఒక బీసీ నేతగా ఉన్నా, బీసీల కోసం నడుం బిగించకుండా, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆంజనేయులు, ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో బీసీ డిక్లరేషన్ అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఢిల్లీలో పర్యటనలు నిర్వహిస్తూ జాతీయ నాయకుల ప్రశంసలు అందుకుంటున్న నేపథ్యంలో, బీసీ సామాజిక వర్గానికి చెందిన బండిగారు మాత్రం బీసీలకు అన్యాయం చేయడం రాజకీయ అజ్ఞానానికి సూచికగా నిలుస్తుందని పేర్కొన్నారు. బీసీ వర్గం నుంచి వచ్చిన నాయకుడిగా బండి సంజయ్ ప్రధాని నరేంద్ర మోదీతో చర్చించి రిజర్వేషన్ల అమలుకు మార్గం చూపాల్సిందిగా డిమాండ్ చేశారు. గతంలో యూపీఏ హయాంలో కరీంనగర్ ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ తెలంగాణ కోసం పోరాడిన తీరును స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుతూ, బీసీలకు న్యాయం చేయాలని సూచించారు. కాంగ్రెస్ తీసుకున్న చర్యలను అభినందిస్తూ, బీసీలకు శాశ్వతంగా మద్దతు ఉండాలని, లేకపోతే బిజెపికి బీసీ వర్గం నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందన్న హెచ్చరికను కూడా చేశారు. బీసీ రిజర్వేషన్లను ముస్లిం డిక్లరేషన్ గా అభివర్ణించిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ప్రధాని నరేంద్ర మోడీతో చర్చించి రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేయాలని ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ బీసీ సెల్ తరఫున డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రామిడి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు సాయిరి దేవన్న, నూనె గోపాల్ రెడ్డి, పోతుగంటి శ్రీనివాస్, వంగల విద్యాసాగర్, వరహాల చారి, కుంభాల రాజకుమార్, బండి పెల్లి ప్రవీణ్ కుమార్, గండికోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**హుజురాబాద్, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుజురాబాద్ నియోజకవర్గంలోని 5 మండలాలు, 2 పట్టణాల్లో 147 మంది లబ్ధిదారులకు 51.14 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ అందజేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రణవ్ మాట్లాడుతూ, ఆసుపత్రుల పాలై ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు.అలసత్వం వహిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తన విధానాన్ని మార్చుకోవాలని సూచించిన ప్రణవ్, చెక్కులపై సీఎం ఫోటో తొలగించడం ప్రోటోకాల్‌కి విరుద్ధమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పథకాలను రూపొందిస్తోందని, రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజల మద్దతుతో విజయం సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

# కరీంనగర్-జగిత్యాల రహదారి విస్తరణకు కేంద్రం హామీ



**కరీంనగర్, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ -జగిత్యాల నాలుగు లేన్ రహదారి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీను ఢిల్లీలో కలిశారు. గత ఎన్నికల ముందు రూ.2,151.35 కోట్లతో రూపొందించిన ఈ ప్రాజెక్టు టెండర్ ప్రక్రియ ఇప్పటికీ ప్రారంభం కాకపోవడాన్ని గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. గడ్కరీ స్పందిస్తూ, ప్రజల అభ్యంతరాలు, న్యాయపరమైన అడ్డంకులు అధిగమించామని, కమిటీ నివేదిక వచ్చిన వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఐఎఫ్) కింద తెలంగాణకు రూ.113 కోట్ల విలువైన రహదారి విస్తరణ ప్రతిపాదనలు సమర్పించిన బండి సంజయ్, వాటిలో మానేరు నదిపై హై లెవల్ బ్రిడ్జ్, గుండ్లపల్లి-పోతూర్ రోడ్డు, చందుర్తి-మోత్కురావుపేట వంతెనలు, అర్కాండ్ల-కన్నాపూర్ వరద కాలువపై బ్రిడ్జ్ నిర్మాణాలు ఉన్నాయి. కేంద్ర మంత్రి గడ్కరీ ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించి, త్వరలోనే సీఆర్ఐఎఫ్ నిధుల విడుదలపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కరీంనగర్ జిల్లాలో 7 ఇసుక రీచ్‌లకు అనుమతి



**కరీంనగర్, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన డిస్ట్రిక్ట్ లెవెల్ సాండ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, వినియోగదారుల అవసరాల నిమిత్తం జిల్లాలోని ఊటూరు-1, ఊటూరు-2, చల్లూర్, మల్లారెడ్డిపల్లి, కోర్కల్, కొండపాక, పోతిరెడ్డిపల్లి రీచ్‌ల నుంచి ఇసుక రవాణాకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. చేగుర్తి రీచ్‌ను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవసరాలకు, అలాగే జగిత్యాల జిల్లా మల్యాల, పెగడపల్లి మండలాలకు రామడుగు మండలంలోని మోతె రీచ్ నుంచి 15,000 మెట్రిక్ టన్నుల ఇసుక తీసుకునేందుకు అనుమతి ఇచ్చారు. సమావేశంలో ఆర్డీవో మహేశ్వర్, మైనింగ్ ఏడి రాఘవ రెడ్డి, ఈఈలు బలరామయ్య, రవీంద్ర కిషన్, ఇరిగేషన్ అధికారి జగన్, పంచాయతీ అధికారి జగదీశ్వర్, జియాలాజిస్ట్ ప్రసన్న కరణం తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గంగాధర మండలంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, ప్రతి అర్హుడికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డుల మంజూరులో నిర్లక్ష్యం జరిగిందని, ఇప్పుడు నిరంతర ప్రక్రియగా అందిస్తున్నామని తెలిపారు. 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, నారాయణపూర్ కుడికాలువ పనులు ఆరు నెలల్లో ప్రారంభమవుతాయని, రైతు భరోసా కింద 9,000 కోట్ల సొమ్ము జమ చేశామని చెప్పారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, 78,500 కొత్త రేషన్ కార్డులు, గంగాధర మండలంలో 5,516 కార్డులు మంజూరయ్యాయని, ప్రతినెలా 64.896 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. మహిళల పేర్లు రేషన్ కార్డుల్లో యజమానులుగా నమోదు కావడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాగిరపు రజిత శ్రీనివాస్, కరుణాకర్, తిరుమలరావు, అనుపమ రావు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు బీజేపీ గడప గడపకు ప్రచారం



**గన్నేరువరం, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గన్నేరువరం మండల కేంద్రంలో జరిగిన బీజేపీ ముఖ్య నేతల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయానికి ప్రతి కార్యకర్త పల్లె పల్లెకు, గడప గడపకు వెళ్లి పార్టీ శక్తిని చాటాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్నదని, భవిష్యత్తు బీజేపీదే అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అరకొరా పథకాలు, వాగ్దానాల మోసం మాత్రమే చేశదని విమర్శించారు. గ్రామాల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో కరివేద మైపాల్ రెడ్డి, ఆడిచర్ల రాజు, మాడ వెంకట్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, సొల్లు అజయ్ వర్మ, ఎలేటి చంద్రారెడ్డి, విలాసారం రామచంద్రం, ముత్యాల జగన్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు 'మోదీ కానుక'



**జమ్మికుంట, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జమ్మికుంట వావిలాల జెడ్పీహెచ్ఎస్ లో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళు పంపిణీ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా 'మోదీ కానుక'గా 20 వేల సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. విద్యకు అడ్డుకాకుండా, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గం వేసేందుకు 'మోదీ కిట్స్'లో బ్యాగులు, బాటిళ్లు, పుస్తకాలు పంపిణీ చేయనున్నట్టు మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, కార్యదర్శి పుల్లూరి ఈశ్వర్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి డిమాండ్



**కరీంనగర్, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా కేంద్రంలో గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ, గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పింఛన్ పెంపు, ఎక్స్‌గ్రేషియా పెంపు, 560 జీవో ప్రకారం భూమి మంజూరు, గౌడ భవనాల నిర్మాణం, వైన్ షాప్ టెండర్లలో 25 శాతం కేటాయింపు వంటి హామీలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్నప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు.చెట్టు మీద నుంచి పడి గాయపడిన కార్మికులకు బీసీ కార్పొరేషన్ ద్వారా నష్టపరిహారం మంజూరు చేయాలని, హైదరాబాద్ గీత కార్మికుల భవన నిర్మాణం వెంటనే ప్రారంభించాలని కోరారు. ఎక్స్‌గ్రేషియా బిల్లులు, పింఛన్ పెంపు, వన అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# గురుకులాల్లో ఆకస్మిక తనిఖీ

## - విద్యార్థులతో కలెక్టర్ భోజనం



**గంగాధర, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గంగాధరలోని బీసీ బాలుర, మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులు, వంటగది, మెడికల్ రిజిస్టర్లు, స్టోర్ రూమ్ తదితర వసతులను పరిశీలించిన కలెక్టర్, వినియోగించని గ్రీన్ మ్యాట్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య పరీక్షలు నిర్దిష్ట సమయానికి నిర్వహించాలని, ఓఆర్ఎస్ ద్రావణం అందించాలంటూ హాస్టల్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులతో కలిసి పాల్గొన్న కలెక్టర్, కామన్ డైట్ మెనూ అమలుపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆరవ తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్ ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కలెక్టర్ వెంట బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ ఉన్నారు.

# భూపాలపల్లి అభివృద్ధికి ఎమ్మెల్యే జీఎస్సార్ చొరవ





**భూపాలపల్లి, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 20, 21 వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక సమస్యలను పరిశీలించి, మౌలిక వసతుల కల్పనలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, పారిశుధ్య సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించారు. ఓసీ-2 ప్రభావంతో ఇళ్లకు పగుళ్లు ఏర్పడిన విషయాన్ని సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.నాగుల పంచమి సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, ప్రజల సంక్షేమం కోసం నాగదేవత ఆశీస్సులు కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు అందజేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.విద్యా రంగంలో అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్న ఎమ్మెల్యే, చెల్పూర్ హైస్కూల్‌లో 15 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శాంతినగర్‌లో కొత్త ప్రాథమిక పాఠశాల ప్రారంభించి, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తూ ఉపాధ్యాయుడిలా మారారు. విద్యార్థులకు పాఠ్య సామగ్రి అందజేశారు.

# బీసీ రిజర్వేషన్లపై కేంద్ర వైఖరిని ప్రశ్నించిన జీవన్ రెడ్డి



**కరీంనగర్, జూలై 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. గుజరాత్, మహారాష్ట్రలో బీజేపీ పాలనలో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నప్పటికీ, తెలంగాణలో మాత్రం వివక్ష చూపడం దారుణమని పేర్కొన్నారు రాష్ట్ర శాసనసభ, శాసనమండలిలో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం లభించి, గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి నివేదిక పంపినప్పటికీ, మూడు నెలలు గడిచినా కేంద్రం స్పందించకపోవడం బాధాకరమన్నారు. 9వ షెడ్యూల్‌లో చేర్చితే చట్టబద్ధత కలుగుతుందని సుప్రీం కోర్టు తీర్పును ఉదహరించారు.బీజేపీ నేతలు మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, కానీ సామాజిక వెనుకబాటుతనానికి గురైన ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగబద్ధమని స్పష్టం చేశారు. తెలంగాణలో 56 శాతం వెనుకబడిన వర్గాల జనాభా ఉన్నందున 42 శాతం రిజర్వేషన్లు సముచితమని అభిప్రాయపడ్డారు.బండి సంజయ్, కిషన్ రెడ్డి, రామచంద్ర రావు వంటి బీజేపీ నేతలు బలహీన వర్గాల నాయకులుగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి 9వ షెడ్యూల్‌లో చేర్చేలా చొరవ చూపాలని కోరారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ పార్టీ సంకల్పమని తెలిపారు.

# సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న మహాధర్నా

## - వంగ మహేందర్ రెడ్డి



**అక్కన్నపేట, జూలై 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అక్కన్నపేట మండలంలో జరిగిన పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్సీ కాంటెస్టెంట్ వంగ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీపీఎస్ రద్దు చేయకుంటే సెప్టెంబర్ 1న ఇందిరాపార్క్ వద్ద పదివేల మంది ఉపాధ్యాయులతో మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పిలుపు మేరకు సీపీఎస్ ఉపాధ్యాయులంతా ధర్నాలో పాల్గొనాలని కోరారు.ఆగస్టు 15లోపు పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలో ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు కాబోతున్నాయని వెల్లడించారు.కార్యక్రమంలో శశిధర్ శర్మ, తిప్పర్తి నాగేశ్వరరావు, రంగనాయక్, కిషన్ నాయక్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.